



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 29 జూన్ 2025 పేజీలు 10


# ట్రాఫిక్ సమస్యలకు చెక్

## పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌కు బెంగళూరు, ముంబై, చెన్నైతో పోటీ కాదని.. న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతోనే పోటీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 తో ముందుకు వెళుతున్నామని చెప్పారు.నగరంలో పొల్యూషన్ తగ్గించడానికి ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలు కొనేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఐటీ కారిడార్‌లోని వాహనదారులకు ఊరట కల్పించేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ వరకు 6 వరుసలతో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ చాలా వరకు తగ్గనుంది. ఔటర్ రింగు రోడ్డు నుంచి కొండాపూర్ వరకు రూ.182.72 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్కు పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేయగా, శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో మిగతా 2లో

# మంజీరా బ్యారేజీకి ముప్పులేదు

- మంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఆధునికీకరణ కోసం రూ. 600 కోట్లు రూ. 3.52 కోట్లతో తక్షణ మరమ్మతులు
- బ్యారేజీని సందర్శించిన జల మండలి ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరానికి తాగునీరు అందించే మంజీరా బ్యారేజీకి ఎలాంటి ముప్పులేదని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన జలమండలి ఉన్నతాధికారులతో కలిసి శనివారం మంజీరా బ్యారేజ్, బారాజ్ గేట్లు, బారాజ్ పిల్లర్లు, పంప్‌హౌజ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి మంచినీరు అందించడానికి నిర్మించిన మంజీరా బ్యారేజ్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, వివిధ మాధ్యమాల్లో బారాజ్ పిల్లర్లకు పగుళ్లు వచ్చాయన్న వార్తలు అవాస్తవమని చెప్పారు. అలాగే బ్యారేజ్‌కి సంబంధించిన గేట్లు, రోప్‌ల పనితీరు కూడా సంతృప్తిగానే ఉన్నట్లు చెప్పారు. అయితే బారాజ్ దిగువన ఆఫ్రాన్ కొంతమేరకు దెబ్బతిన్నదని వెంటనే మరమ్మత్తులకోసం ఏజెన్సీతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. మిగతా 2లో

# మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

## - ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ చీకు విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం హయత్ నగర్ లో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఎల్బీనగర్ నియోజకవర్గానికి సంబంధించిన 200 మంది మైనార్టీ మహిళలకు టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ తో కలిసి కుట్టు మిషన్లను అందజేశారు. అంతకుముందు మాజీ ప్రధాని, భారతరత్న, పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇందులో మిగతా 2లో

# పి.వి. మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తుంది

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ తీసుకువచ్చిన భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా ,రాష్ట్రంలో అమలు చేసి సమ సమాజానికి పునాదులు వేసిన సంఘ సంస్కర్త పి.వి. నరసింహరావు అని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నెక్లెస్ రోడ్డులోని పి.వి .ఘాట్‌వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని,భారతరత్న,ఆర్థిక సంస్కరణల పితామ హుడు మన రాష్ట్రంలో జన్మించడం అందరికి గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో మంత్రి, ముఖ్యమంత్రిగా,కేంద్ర మంత్రిగా,భారత ప్రధానిగా ఆయన తీసుకు వచ్చిన ఆనేక సంస్కరణలు సమాజానికి గొప్ప మేలు చేశాయన్నారు. మిగతా 2లో

# ట్రాఫిక్ సమస్యలకు చెక్







మొదటి పేజీ తరువాయి :ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది.ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులు,విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి , తహసీల్దార్ వెంకరెడ్డి ప్రాజెక్ట్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ ఈఈ నామ్య డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ జిహెచ్ఎంసి ఎస్ఈ శంకర్ నాయక్ డీఈ ఆనంద్ మాజీ కార్పొరేట్లరు, మాజీ కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు, మహిళలుతదితరులు పెద్ద స్ంఖ్యలో పాల్గొన్నారు

**ఉపయోగాలు ఇలా..**

మోహిదీపట్నం, మాదాపూర్, జూబ్లీహిల్స్ వైపు నుంచి వచ్చే వాహనాలతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్‌కు ఉపశమనం..... ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వైపు వాహనాలు అంతరాయం లేకుండా వెళ్లొచ్చు,

.....ఉదయం, సాయంత్రం వేళల్లో హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మెరుగైన కనెక్టివిటీ , గచ్చిబౌలి జంక్షన్ వద్ద పీక్ అవర్‌లో దాదాపు 10.5 నిమిషాలు ఆదా .....ట్రిపుల్ ఐటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి జంక్షన్, సైబరాబాద్ నుంచి గచ్చిబౌలి జంక్షన్‌లకు వేగంగా చేరుకునే వీలు గణనీయమైన ఇంధన ఆదా

# పి.వి. మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తుంది

**మొదటి పేజీ తరువాయి :** అందరికి ఒకే రకమైన విద్యా బోధన ఉండాలని, ఈదేశ మొట్ట మొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రజాస్వామ్య భావనకు పునాదులు చేశారని ఆయన గుర్తు చేశారు. పి.వి. భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశం ఆర్థిక,రాజకీయ సంక్షోభంలో ఉందని, ఎన్నో అటు పోట్లను ఏదుర్కొని ఆయన ఈ దేశ ఆర్థిక,రాజకీయ వ్యవస్థలను గాడిలో పెట్టారనిఆయన తాకట్టులో ఉన్న దేశ బంగారాన్ని విడిపించి ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో భారతదేశం ఒక బలమైన దేశంలోగా నిలబెట్టారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలన కాలంలో 24లక్షల ఏకరాల భూములను పేదలకు పంపిణీ చేశామని,గత సంవత్సరాలు పాలించిన పాలకులు ధరణి పేరుతో రకరకాల ఇబ్బందులకు గురిచేసిపేదల భూములను అన్యాక్రాంతం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,,పి.వి. మార్గాన్ని ప్రజా ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. పి.వి. సప్తాహం పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. తెలంగాణ ముద్దు బిడ్డ,ఆర్థిక,భూ సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహరావుఅని, ఆయన విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారంచుట్టారని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పి.వి. ఘాట్‌లోని పి.వి.జ్ఞాన భూమిలో పి.వి. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రసంగిస్తూ బహు భాషావేత్త,ఆర్థిక మేధావి,గల్లినుంచి ఢిల్లీ పిఠానికి ఏదిగి,రాజకీయ ఏవరెస్టు శిఖరం,తెలంగాణ ముద్దుబిడ్డ,భారత ప్రధాని స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి. నరసింహరావుఅని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సందర్భంగా ఆమె పి.వి. జ్ఞాన భూమిలో పి.వి. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన తీసుకువచ్చిన భూ సంస్కరణలు చేసిన గొప్ప సామ్యవాదన్నారు. పి.వి. నరసింహరావు ఆలోచనా ఫలితంగానే నవోదయ పాఠశాలలు ఈ రోజు దేశ విద్యా రంగంలో కంతగానో కీలక పాత్రను పోషిస్తుందని ఆమె గుర్తు చేశారు. రాజీవ్‌గాంధీ గారి ఆశయాలతో ముందుకు కదిలిన పి.వి. తన హాయంలో తీసుకున్న గొప్ప నిర్ణయాలు గ్లోబలైజేషన్,లిబరలైజేషన్ విధానాలు ఎంతగానో ప్రభావం చూపాయన్నారు. రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రసంగిస్తూ తెలంగాణలోని బహుముఖ ప్రజ్ఞాశాలి,దేశ రాజకీయాల్లో విలక్షణ ముద్ర వేసిన స్వర్గీయ పి.వి. నరసింహరావుఅని,ఆయన చూపిన దేశభక్తి,పరిపాలన నైపుణ్యం అసాధారణమైనదని, 1991లో దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత భయానకంగా ఉన్న సమయంలో వవేలం 3వారాల విదేశీ మారకద్రవ్య నిల్వలు మాత్రమే ఉన్న భారతదేశాన్ని గౌరవ నష్టానికి గురికాకుండా కాపాడిన ఘనతకూడ కేవలం పి.వి. నరసింహరావుకే దక్కిందని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్లమెంట్ సభ్యులు, ఏమ్మెల్సీలు,ఏమ్మెల్యేలు,,మాజీ పార్లమెంట్ సభ్యులు, పి.వి. కుటుంబ సభ్యులు,పి.వి. అభిమానులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొని పి.వి.కి ఘనంగా నివాళులు అర్పించారు.

## దివంగత మాజీ ప్రధాని పి.వి. నరసింహరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత జాతి గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి. నరసింహరావుఅని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. పి.వి. నరసింహరావు 104వ జయంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డులోగల పి.వి. జ్ఞాన భూఏమిలో ఆయన సమాధిపై పుచ్ఛగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక,విద్య సంస్కరణలో ఆయన అందించిన మహనీయ సేవలు ఏప్పటికి గుర్తుండేలా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ ముకుందరెడ్డి ,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం ,ఖైరతాబాద్ మండల తహసిల్దార్ నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

**మొదటి పేజీ తరువాయి :**భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద రాష్ట్రంలో 24,000 మంది నిరుపేద మైనార్టీ మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లను అందిస్తుందని చెప్పారు. మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాలు ఇలా మైనార్టీలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాసి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మహిళకు భరోసా కల్పిస్తున్నారని, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది నిధులు వెచ్చిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి %ఓ% తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ల చైర్మన్లు మల్రెడ్డి రామిరెడ్డి, వేదుల్లా కోత్వాల్, దీపక్ జాన్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా బ్యారేజీకి ముప్పులేదు

**మొదటి పేజీ తరువాయి :**అలాగే రెండవగేటు లీకేజీను అరికట్టడానికి మరమ్మత్తు పనులను చేపట్టాలని స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ సంస్థకు సూచించారు.బ్యారేజీపై గేట్లు, రోలర్, ప్యానల్ బోర్డ్స్, ఎలక్ట్రో మెకానికల్ తదితర భాగాలను పరిశీలించిన ఎండీ ఎప్పటికప్పుడు గ్రీజు, కలరింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. స్పిల్‌వే ఇరుప్రక్కల్లో ఫెన్సింగ్ ఏర్పాటుచేసి మానవ సంచారం నిరోధించాలని తెలిపారు. అలాగే ఆనకట్టపై మొలిచిన చెట్లు, కంపచెట్ల తొలగింపు వారంలోపల పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

**యేళ్లు గడిచిన బారిఃజ్ గేట్లు..**

మాంజీరా బ్యారేజ్ 65 సంవత్సరాల క్రితం నిర్మితమైందని, అప్పుడు బిగించిన గేట్లు ప్రతీఏటా నిర్వహణపనులు చేపడుతున్నా గేట్లు, రోప్‌లు, బేరింగ్‌లను మార్చాలని అధికారులు అంచనా వేశారని అన్నారు. దానికనుగుణంగా గత ఏడాది మే నెలలో 3.52 కోట్లతో ప్రతిపాదనలను పూర్తిచేసి, టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఏజెన్సీని నియమించామని వివరించారు. ఏజెన్సీ గేట్ల బిగింపు కాకుండా మిగతా పనులను పురోగతిలో ఉన్నట్టు.. ఆ తరువాతే స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ నిన్న నే సమర్పించిందని చెప్పారు.

**రిపేర్‌లకు 45 రోజులు నీటి సరఫరాలో ఆటంకం..**

బ్యారేజీ పై గేట్లను మార్చడానికి దాదాపు 45 రోజులు పడుతుందని అంచనా వేస్తున్నట్టు, అలాగే జలాశయంలోని మొత్తం నీటిని %వీణూ% దిగువకు వదలవలసిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. అన్నిరోజులు హైదరాబాద్ నగరానికి 40 ఎంజీడీల నీటి కొరత ఏర్పడుతుందని వివరించారు. నగరవాసులకు తాగునీటి ఇక్కట్లు రాకుండా ఉండేందుకే కొత్తగేట్ల అమరిక వాయిదా వేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎండీ పేర్కొన్నారు. గతంలో 2019 ఫిబ్రవరి నుంచి అక్టోబర్ 2020 వరకు బారాజ్‌లో నీటిని వినియోగించలేదని.. ఆ సమయంలో గేట్ల రిపేర్ పనులు చేపట్టి ఉంటే నీటిసరఫరాలో అంతరాయం లేకుండా ఉండేది.

**సీఎం రేవంత్ రెడ్డి 2047 విజన్..** గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న 20 సంవత్సరాల్లో తెలంగాణ కోర్ అర్బన్ పరిధిలో మౌలిక సదూపాయాలను కల్పన భాగంగా.. సమృద్ధిగా నీటి సరఫరాకు సంకల్పించారు. అందులో భాగంగానే జలమండలికి గోదావరి ఫేజ్ 2,3 రూ. 7360 కోట్లు మంజూరు చేశారు. అలాగే భవిష్యత్తు అవసరాలకోసం మాంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును ఆధునికీకరణ పనులకోసం రూ. 600 కోట్లతో డీపీఆర్‌ను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. దానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునికీకరణ పనులతోపాటు ఇప్పుడున్న మాంజీరా ఫేస్ 1,2 మంచినీరు సరఫరా పైపులైనులతోపాటు మరో కొత్త పైపులైనును నిర్మించాలని సూచించారు. దాంతోపాటు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం ఈ ప్రాజెక్టు పనులలో బాగంగా చేపట్టనున్నారు.ప్రతిపాదిత తెలంగాణ కోర్ అర్బన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ల సంఖ్య, నీటి నిల్వ సామార్థ్యం ఎంత? 2047 వరకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇంకెన్ని రిజర్వాయర్లు అవసరమవుతాయో డీపీఆర్ సమర్పించాల్సిందిగా సీఎం ఆదేశించారు. అలాగే రేడియల్ రోడ్లకు సమాంతరంగా ట్రంక్ మెయిన్స్, ఓఆర్ ఆర్ చుట్టూ రింగ్ మెయిన్ అభివృద్ధిచేసి ఏ సోర్స్‌నుంచి అయినా ఏ ప్రాంతానికైనా నీటిని సరఫరా చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.దాంతోపాటు కోర్ అర్బన్ పరిధిలోని భవిష్యత్తులో బహుళ అంతస్థులు వచ్చే ప్రాంతాలను గుర్తించి, అప్పటి అవసరాలను అంచనా వేసి, ఇప్పుడే అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించుకోవాలని ఆదేశించారు. దానికి సంబంధించిన డీపీఆర్ రూపకల్పనకోసం కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సీఎం సూచించారు. దానికనుగుణంగా గోదావరి ఫేజ్ 2,3 ప్రాజెక్టు, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్ల నుంచి వేరువేరుగా 20 ఎంజీడీల అదనపు నీటిని తరలించడానికి, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణంకోసం చేపడుతున్నారు. గండిపేట్ కాండూట్ రిపేర్‌లకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు.అలాగే కోర్ అర్బన్ పరిధిలో తాగునీటితోపాటు సీవరేజ్ లైన్ల నిర్మాణం, ఎస్టీపీల నిర్మాణంలతోపాటు ఎస్టీపీలలో శుద్ధిచేసిన నీటిని పునర్వినియోగంకోసం సహితం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ సుదర్శన్, సీజీఎం బ్రిజేష్, ట్రాన్స్‌మిషన్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టుకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు ఘనంగా స్వాగతం




కాప్రా, మేజర్ న్యూస్:కుషాయిగూడ లోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టులో బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత మల్కాజిగిరి కోర్టు నుంచి మిర్యాలగూడకు బదిలీ అయిన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. అరుణ్ తేజ్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదే విధంగా కూకట్ పల్లి కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి తిరుపతి, కరీంనగర్ కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మూడవ అదనపు జూనియర్ జడ్జి శ్రీమతి సరళ రేఖలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయస్థానం బార్ అసోసియేషన్ తరపున సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేవూరి అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎస్ ఎన్. శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్, అసోసియేషన్ సెక్రటరీ బాపిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాధవి, ధనలక్ష్మి, రేణుక, వెంకటేష్, మురళి, శివకుమార్, రాధ ప్రసన్న, దినేష్, సారేష్, సాయి సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ మల్కాజిగిరిలో..సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## లిఅభివృద్ధి పనులలో రాజీ ప్రసక్తే లేదు : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయమని, అభివృద్ధి పనులలో రాజీ పడే ప్రసక్తే లేదని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఓల్డ్ మల్కాజిగిరిలో సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ ను అధికారులు, స్థానికు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. ఓల్డ్ మల్కాజిగిరి నుండి సర్దార్ పటేల్ నగర్ కాలనీ వరకు వివిధ వీధుల్లో సుమారు సందులలో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పూర్తి స్థాయిలో ప్యాచ్ వర్క్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సాధ్యమైనం త త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని రావాలని కార్పొరేటర్, అధికా రులను కోరారు.

**ఎంఆర్ టీ పనులు హైడ్రా కు ఇవ్వడం వల్లే సమస్యలు ..** మన్సూన్ పనులను చేపట్టే ఎంఆర్ టీ సిబ్బందిని, హైడ్రా కు అప్పగించడం వల్లనే స్థానిక అధికారుల చేతిలో లేబర్ లేక పనులు ఆలస్యమైతున్నాయని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు.

**ఎంపీ ఈటల రాజేందర్ నిధులతో... బోరెవెల్ నిర్మాణం : శ్రవణ్**
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో ఎంపీ ఈటల రాజేందర్



సహకారం తో మంజూరైన ఎంపీ లాడ్స్ తో చేపట్టిన బోరెవెల్ పనులు పూర్తి అయినట్లు శ్రవణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, బిజెపి సీనియర్ నాయకులు సునీల్ యాదవ్, వెంకట్ యాదవ్, బాలరాజ్, అశోక్, బాబా, లక్ష్మణ్, రాంలీల, ఎత్తమ్మ, భాగ్యలక్ష్మి, అండాలు, కళావతి, ఇందిర,ప్రవీణ,అనిత, కళ, భానురేఖ తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ స్మశాన వాటికను అత్యాధునికంగా అభివృద్ది చేసేందకు ముందుకు సాగుతున్నామని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అందులో భాగంగానే నిత్యం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయ్యంగా పని చేస్తున్నానని తెలిపారు. సాహెబ్‌నగర్ స్మశాన వాటికను అత్యాధునికంగా అభివృద్ది చేయాలని గతంలో జోనల్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం సంబందిత జిహెచ్ఎమ్‌సి ఇఇ రమేష్ భాబు, డిఇ దామోదర్‌రావులతో కలిసి స్మశాన వాటికను పరిశీలించామన్నారు. స్మశానవాటికలో బోరు బావి ఏర్పాటు, రోడ్లు, మూత్రశాలల అత్యాధునికత, వాటిక చుట్టు మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరంం ఉందన్నారు. అతి త్వరలోనే స్మశాన వాటిక అభివృద్ది చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎఇ గోపాలకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, స్మశాన వాటిక సూపర్‌వైజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బంగారు మైసమ్మ అమ్మవారి బోనాలు

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారేగూడెం శ్రీ లక్ష్మీ నగర్ లో శు క్రవారం సాయంత్రం గ్రామస్థులు బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల జాతర కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఅర్ఎస్ దుండిగల్ మున్సిపాలిటీ



జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ శంభీపూర్ సుదర్శన్, నాయకులు కొత్తగూడెం శ్రీశైలం ముదిరాజ్, కొత్తగూడెం యాదగిరి, నాగార్జున, బాల్ రాజు, శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగరాజు, కాలనీ సభ్యులు మురళి, రామ్ బాబు, నవీన్, విజయ్, మచేందర్, వీరస్వామి, శ్రీను, స్థానికులు, గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక విజ్ఞానాన్ని పంచే మనీ వైబ్ పుస్తకావిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ రచయిత ఆనంద్ మెహతా రచించిన "మనీ వైబ్" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈ రోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రచయిత ఆనంద్ మెహతా, మోడరేటర్ ప్రియా రాజీవ్, ప్యానెలిస్ట్‌లు తాహెర్ అలీ బైగ్, మాధవి చంద్ర పాల్గొన్నారు. ఆర్థిక నిర్వహణలో శాస్త్రీయంగా, మనస్తత్వ మార్పుల ద్వారా విజయం సాధించాలనే ఉద్దేశంతో రచించబడిన ఈ పుస్తకంలో గుజరాతీ వ్యాపార విలువల ఆధారంగా ప్రయోగాత్మక విధానాలు పొందుపరచబడ్డాయి. ఖర్చులను నియంత్రించడం, పొదుపును గరిష్టంగా ఉపయోగించుకోవడం, సంపద సృష్టించటం వంటి కీలక అంశాలను రచయిత స్పష్టంగా వివరించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రచయిత కుటుంబసభ్యులు, స్నేహితులు, నగరంలోని ప్రముఖ బ్లాగర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లు హాజరై వేడుకకు రంగు చేకూర్చారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా సాధికారత సాధించేందుకు ఈ పుస్తకం మార్గనిర్దేశకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. "మీ మనీ వైబ్ మార్చేందుకు సిద్ధంగా ఉన్నారా? ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఈరోజే తొలి అడుగు వేయండి" అని ఈ సందర్భంగా పుస్తక ప్రచారకులు పిలుపునిచ్చారు.



భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీ.వీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని సంజీవయ్య పార్క్ లో గల పీవీ నరసింహారావు ఘాట్ వద్ద దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , మత్రి గడ్డం వివేక్, చైర్మన్ కాల్వ సుజాత తో కలిసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీ విజయ రెడ్డి. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:



కీ. శే. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు 104 వ జయతి సందర్భంగా పివి ఘాట్ వద్ద ప్రభుత్వ సలహాదారులు హార్కర్ వేణుగోపాల్ తోపాటు పివి కుమారులు ప్రభాకర్ రావు, సుభాష్ , పివి సతీమణి అరుణ ల తో కలిసి నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# జిహెచ్ఎంసి జెసిబి తగిలి వృద్ధురాలు మృతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి జెసిబి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా తలకు గాయమై వృద్ధురాలు రేణుక మరణించారు. వివరాల్లోకి వెళితే.. భర్త మాధవరావు 2018లో మరణిం చడంతో బాగ్ లింగంపల్లి ప్రాంతంలో ఆమె ఒంటరిగా నివసిస్తున్నారు. మద్యం అలవాటు ఉన్న తను శుక్రవారం రాత్రి స్ట్రాంగ్ జిమ్ వద్ద అపస్మారక స్థితిలో తలకు గాయమై పడి ఉండడాన్ని పలువురు గమనించారు. ఈ సమాచారాన్ని ఆమె కూతురు సోనీ కి తెలపగా, ఆమె వచ్చేలోపు రేణుకను పరిశీలించిన 108 సిబ్బంది మరణించినట్టుగా తేల్చారు. ఈ విషయమై సోనీ స్థానిక నారాయణగూడ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన అధికారులు శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జిహెచ్ఎంసి జెసిబి చెత్తను తొలగిస్తున్న సమయంలో రేణుక తలకు గాయమైనట్లు గుర్తించారు. ఈ కారణంగానే తను మరణించినట్లుగా తేల్చారు. ఫిర్యాదు మేరకు జెసిబి డ్రైవర్పై కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ పేర్కొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
29 జూన్ 2025

# నడిగడ్డ తండాలో ఘనంగా శ్రీ హాథిరామ్ బాబా జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ నడిగడ్డ తండా లో శ్రీ హాథిరామ్ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ,మాజీ ఎంపీ రవీందర్ నాయక్ , జగన్ నాయక్ ,ఎస్ పి నాయక్ , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావులు పాల్గొని బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హాథిరామ్ బాబా గొప్ప సాధువని, వేంకటేశ్వర స్వామికి భక్తుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ రావు, దామోదర్ రెడ్డి మరియు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, గోపి నాయక్, రెడ్యానాయక్, రాఘవేంద్ర, కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, లకపతి నాయక్, పీర్య నాయక్, హరి నాయక్, మోహన్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు కుర్చీల పంపిణీ



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప కూన మహాలక్ష్మి నగర్ లోని సంస్కృతి పాఠశాల ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలను అందజేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణలు పిల్లలకు కుర్చీలను అందజేశారు. స్థానికంగా ఉన్న ఆరు అంగన్వాడీ సెంటర్ లలో ఉన్న పిల్లలకు వీటిని పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ లు జగన్, సత్యనారాయణ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో అంగన్వాడీలో చదువుతున్న విద్యార్థులకు కుర్చీలను అందజేయడం అభినందనీయమన్నారు. అందరూ ఇదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చేయూతగా ఉండాలని ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగడి వాడి లకు ఆసరా నిలవడటం సంతోషమన్నారు. పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, స్థానిక నాయకులు మహంకాళి, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్, గిరి, అంగన్వాడి టీచర్లు రాధిక, జరీనా, అరుణ, విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: మహిళ సాధికారత సాధించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులైన 13 మంది ఆమెను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలను తెలియజేశారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో పేద, ధనిక భేదం లేదన్నారు.నూతన బోర్డు సభ్యుల్లో 60శాతం తెల్ల రేషన్ కార్డుదారులేనని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళలకు కూడా ట్రస్ట్ బోర్డులో అవకాశం కల్పించామన్నారు. వారు కూడా పేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వారేనని స్పష్టం చేశారు.మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ వారి సాధికారతకు,సంక్షేమానికి కాంగ్రెస్ నిరంతరం పని చేస్తోందని తెలిపారు.కుల, మత,రాజకీయాలకు అతీతంగా బల్కంపేట ఆషాడ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని నూతన సభ్యులకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా బల్కంపేట ఆషాడ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని నూతన సభ్యులకు సూచించారు.

# మీ ఇండ్లు మీకే : ఎమ్మెల్యే తలసాని

## ఎవరు ఆందోళన చెందవద్దు..అన్నింటికీ నేను అండగా ఉంటాను



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మీ ఇండ్లు మీకేనని ఎవరు ఆందోళన చెందవద్దని..అన్నింటికీ నేను అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. తమ ఇండ్లను రెవెన్యూ అధికారులు సర్వే చేయడంతో ఆందోళన చెందిన రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ వాసులు శుక్రవారం ఎమ్మెల్యే ను కలిసి తమ ఆవేదన వెలిబుచ్చారు. దీంతో ఆయన బన్సీలాల్ పేట డివిజన్ లోని రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీలలో పర్యటించి స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్న మిమ్మల్ని ఎవరు ఖాళీ చేయించలేరని దైర్యంగా ఉండాలని చెప్పారు. తాను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మీకు పొజిషన్ సర్టిఫికెట్ లను ఇప్పించే బాధ్యత నాది అని ప్రకటించారు.మీ బస్తీలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పారు. తాను కలెక్టర్ తో మాట్లాడగా ఇక్కడి వాస్తవ పరిస్థితులను వివరించేందుకే కోర్టు ఆదేశాల మేరకు అధికారులు సర్వే నిర్వహించినట్లు వివరించారు. మీ కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్, డిఈ ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్, మహేందర్ గౌడ్, రమణ, అరుణ్ గౌడ్, బస్తీవాసులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ స్వేచ్ఛ మరణ విషయంలో పూర్తి విచారణ చేపట్టాలి

## దోషులెవరైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాలి

## పి.ఓ. డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసీనియర్ జర్ణలిస్ట్ స్వేచ్ఛ మరణ విషయంలో పూర్తి విచారణ జరిపి దోషులెవరైనా చట్టబద్ధంగా శిక్షించాల్సిన అవసరం ఉందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ కోరారు. జర్ణలిస్ట్ స్వేచ్ఛ అంత్యక్రియల్లో ప్రగతి శీల మహిళా సంఘం, చైతన్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. సీనియర్ జర్ణలిస్ట్ స్వేచ్ఛ తన ఇంట్లో అనుమనాస్పద పరిస్థితుల్లో మరణించడం బాదాకరమైన విషయమని, స్వేచ్ఛ ఉద్యమ కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ మలిదశ పోరాటంలో జర్ణలిస్టుగా కీలక పాత్ర పోషించి, జర్నలిజం రంగంలో కీలక వ్యక్తిగా ఎదిగిందని ఈ సందర్భంగా పి.ఓ. డబ్ల్యు అధ్యక్షురాలు అనసూయ తెలిపారు. వైవాహిక జీవితంలో కొన్ని సమస్యలు ఎదుర్కొని వివాహ బంధం నుండి దూరంగా ఉందన్నారు. అటువంటి ధైర్యానికి మారుపేరైన స్వేచ్ఛ మరణానికి కారణాలను తెలుసుకోవడానికి విచారణ చేపట్టి దోషులను చట్టబద్ధంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం, చైతన్య మహిళా సంఘం తదితర సంఘాల ప్రతినిధులు జి. అనసూయ, అందె మంగ, బి. జ్యోతి, డి. స్వరూపలు లు డిమాండ్ చేశారు.

# కౌలె జగన్నాథంకు ఎంపి ఈటల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం కు మాల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ శుభాకాంక్షలు తెలిపారు. జగన్నాదం పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం ఉదయం ఈటెల రాజేందర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఈటెల కౌలె జగన్నాదంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపుతు శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పటన్‌చెరు వశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధక్షులు కంజర్ల కృష్ణమాచారి తదితరులు ఉన్నారు.

# మీడియాపై దాడి హేయమైన చర్య...

## సుధీర్ మంకాల కుత్బుల్లాపూర్ TUWJ H 143 అధ్యక్షుడు



కొంపల్లి మేజర్ న్యూస్ : మహా న్యూస్ కార్యాలయం పైన బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది వార్తల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఖండించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని దానిని ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాలి గాని దాడులకు దిగివద్దని, ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికి లేదని ఇలాంటి దాడులకు మీడియా భయపడదని అన్నారు.

# వినోద్ వెంకటస్వామికి శుభాకాంక్షులు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి మంత్రి గనులు, కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీస్ శాఖలు నియమించిన సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, బోరబండ డివిజన్ అధ్యక్షులు పవనం శివ శంకర్ మాల (బొట్టు శివ), ఎస్.శ్రీరామ్, పగడాల ఆంజనేయులు

# తిరుమలలో హైదర్ నగర్ చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో హైదరాబాద్ చిన్నారుల కూచిపూడి నృత్యం పలువురుని ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో

చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్ నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ సందర్భంగా

**ఆకట్టుకున్న రుహని కూచిపూడి నృత్య అకాడమీ చిన్నారులు**



రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ రుహని కూచిపూడి అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో జలమండలి అధికారుల లీలలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జలమండలిలో జిఎం, బిజిఎం, మేనేజర్ల మధ్య సమన్వయం లోపించి, ఇష్టా రీతిన పనులు చేస్తూ ప్రజల సొమ్ము ను వృధా చేస్తున్నారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్లోని రాజ మహల్లా బస్తీలో జిఎం, డీజీఎం లకు సమాచారం లేకుండానే మేనేజర్ నూతన డ్రైనేజీ లైనుకు తవ్వకాలను ప్రారంభించడంపై కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గుట్టు చప్పుడు కాకుండా ప్రారంభించిన పనులను మొదట బస్తీ వాసి, బీజేపీ నేత మల్లేష్ అడ్డుపడడంతో జలమండలి బండారం బయటపడింది. అప్పటికే దాదాపు 20 మీటర్ల వరకు రోడ్డును తవ్వి, పైపులను సైతం అక్కడికి తరలించడం జరిగింది. జిహెచ్ఎంసి రోడ్డు కటింగ్ సెక్షన్ ఆఫీసర్ రామును మల్లేష్ ఫోన్లో సంప్రదించగా తనకు సైతం సమాచారం లేదని హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నాడు. అధికారి రాము కార్పొరేటర్ కు జరిగిన విషయంపై సమాచారం అందించగా ఆగ్రహించిన ఆమె జిఎంను జలమండలి కార్యాలయంలో కలిసి వారి తీరిపోపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జరుగుతున్న పనిని జిఎం దామోదర్ రెడ్డి, డీజీఎం కృష్ణ లకు తెలపగా తమకు సైతం డ్రైనేజ్ పని గురించి తెలవదని సమాధానం ఇచ్చారు. ఇలా అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలకు ఉపయోగపడే చోట కాకుండా అధికారులు తమ ఇష్టం వచ్చిన చోట పనులు చేస్తుండడం తనకు అనుమానం కలుగుతుందని ఆమె ఆగ్రహించారు.ఈ విషయంపై కార్పోరేటర్ మేనేజర్ ఉమామహేశ్వర్ తీరును ఎండగట్టారు. ఈ సమయంలో పలు పార్టీల రాజకీయ నాయకులు సైతం బస్తీకి చేరుకోవడంతో పనులు చేయించేందుకు అక్కడికి వచ్చిన కాంట్రాక్టర్, ఇతర సిబ్బంది అక్కడి నుంచి జారుకోవడం చూసేవారికి విశ్వయాన్ని కలిగించింది. జలమండలి శాశ్వత జిఎం రామకృష్ణ ఇటీవల బదిలీ అవ్వడం, నూతనంగా వచ్చిన ఇన్చార్జి జీఎం దామోదర్ రెడ్డి కి డివిజన్ పైన అవగాహన లోపం ఉండడంతో, అధికారులు గుట్టుచప్పుడు కాకుండా తమ చేతివాటం చూపించేందుకు ప్రయత్నించినట్లు అవగతం అవుతుంది. సమాచారం తెలిసిన వెంటనే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీ రామన్ గౌడ్ రాజ్ మహల్ బస్తీని సందర్శించి జరిగిన పనులను పరిశీలించారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ : మేనేజర్ ఉమామహేశ్వర్ తమకు సహకరించడం లేదు. డివిజన్లో చెప్పిన చోట కాకుండా తన ఇష్టా రీతిలో పనులు చేస్తున్నాడు. ప్రజలతో మాట్లాడే విధానం, ప్రజా ప్రతినిధులతో మాట్లాడే విధానం తనకు తెలియడం లేదు. కార్పొరేటర్ కు తెలవకుండా తన ఇష్టానుసారం నూతన డ్రైనేజీ లైనుకు ప్రయత్నిస్తుండడం అనుమానాలకు తావిస్తుంది. తను చేసే పనుల వల్ల కార్పొరేటర్ కు చెడ్డ పేరు వస్తుంది. జలమండలి జిఎం, మేనేజర్ పనితీరుపై దృష్టి పెట్టాలి. ప్రజల దనం వృధా చేస్తే సహించేది లేదు. దీనిపైన జలమండలి ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి , బాధ్యులైన అధికారిపై కఠిన చర్య తీసుకోవాలి.

# అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు...కొరడా ఝుళిపించండి

## టౌన్ ప్లానింగ్ అధికారులకు.. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై సత్వర చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికారులను ఆదే శించారు. శనివారం గౌతంనగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ...గౌతంనగర్ డివిజన్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ నియమనిబంధనలకువిరుద్ధంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అనేక కాలనీలలో పుట్టగొడుగుల్లా బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు చేపడుతున్నారని,అధికారులు చర్యలు తీసుకోక పోవడం వల్లే జీహెచ్ఎంసీ లక్షలాది రూపా యల ప్రజాధనానికి గండిపడుతోందని బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...నియమ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఎటువంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా, ఎలాంటి సెట్ బ్యాక్, డీవియేషన్స్ పాటించకుండా, అనుమతికి మించి నిర్మించిన భవనాలను ఇకనైనా గుర్తించి చర్యలు తీసుకునేలా సంబంధిత ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకునేలా త్వరలో వారిని కలిసి



ఫిర్యాదు చేద్దామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, నాయకులకు నచ్చ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, బైరు అనిల్, సూర్యప్రకాష్, హబీబ్, సిద్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్రువ్‌పద్ గురుకులం ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28: ధ్రువ్‌పద్ గురుకులం ఫౌండేషన్ 6వ వార్షికోత్సవ వేడుకలను సందర్భంగా సంగీత గాత్ర కచేరి రవీంద్రభారతిలో సమావేశ మందిరంలో నిర్వహించారు. ప్రఖ్యాత ధ్రుపద్ సంగీతకారుడు, సంస్థ వ్యవస్థాపకుడు మనీష్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శతాబ్దాల క్రితం దేవాలయాల నుండి ఉద్భవించిన పురాతన భారతీయ హిందూస్థానీ శాస్త్రీయ సంగీత రూపకమైన ధ్రుపద్‌ను సంరక్షించి ప్రోత్సహించడంతో పాటు ప్రచారం చేయడం ఫౌండేషన్ లక్ష్యమన్నారు. విజయ రామమ్‌తో కలిసి 2019లో ఫౌండేషన్‌ను స్థాపించామని తెలిపారు. అప్పటి నుండి అనేక సంగీత కార్యక్రమాలు, ఉపన్యాసాల ప్రదర్శనలు, దేవాలయాలలో ధ్రుపద్ ప్రదర్శనలను ప్రదర్శించడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాలుగా ధ్రుపద్‌కు బోధిస్తున్నామని, హైదరాబాద్‌లోనే కాకుండా భారతదేశంలోని నగరాల్లో విదేశాలలో తమ ప్రదర్శనలు ప్రదర్శించమని వివరించారు. సభకు ముందు ధ్రువపద గురుకులం విద్యార్థులు ధ్రుపద శైలిలో సంగీత కచేరి అలరించాయి. కార్యక్రమంలో మీనా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక సంస్కరణల పితామహునికి ఘన నివాళి -రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు యొక్క 104వ జయంతిని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ నెక్లెస్ రోడ్ వద్ద గల పివి ఘాట్ లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన సమయంలో దేశాన్ని ఆర్థిక సంస్కరణలతో ముందుకు నడిపించి మచ్చలేని నాయకుడిగా తెలుగు రాష్ట్రాల నుండి మొదటి ప్రధానమంత్రిగా మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం పాలించి తన పేరు చిరస్థాయిగా చేసుకున్న బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్. మహేష్, అల్లాడి గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బండారు దత్తాత్రేయ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ భారతరత్న, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జయంతినిపురస్కరించుకొని శనివారం ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ గారు మాట్లాడుతూ పి.వి. నరసింహారావు నాయకత్వంలో, భారతదేశం గొప్ప ఆర్థిక మార్పుల దిశగా అడుగులు వేసిందని, . గతంలో ఉన్న సమాజవాద విధానాల నుంచి బయటపడి, మార్కెట్ ఆధారిత ఆర్థిక విధానాలవైపు సాగిందని పేర్కొన్నారు. ఆర్థిక రంగమే కాకుండా, రాజకీయంగా కూడా అత్యంత సంక్లిష్టమైన పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించిన నాయకుడిగా, ఆయన నేతృత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ (అప్పటి) ముఖ్యమంత్రిగా కూడా సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.

# వనస్థలిపురంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం జై హింద్ బాబు వీధిలో 62 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కాలనీ వాసులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజల కోసం పని చేస్తున్నానన్నారు. అందులో భాగంగానే వనస్థలిపురం డివిజన్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో వనస్థలిని సమస్యలు లేని డివిజన్‌గా తీర్చి దిద్దుతానని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వెల్లడి ంచారు. వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల జగదీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని కోరారు. వనస్థలిపురం కాలనీల అభివృద్ధిలో భాగంగా కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేవిధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కార్పోరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల జగదీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్, అసోసియేట్ ప్రసిడెంట్ భీరం శ్రీధర్, ఉపాధ్యక్షుడు ఎంపి నరసింహరాజు, జాన్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి సాయికిరణ్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, సభ్యులు వెంకటేష్, సంతోష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జూలై,3-4 తేదిల్లో రాంకోఠిలోని కచ్చి భవన్‌లో క్రియేటివ్ ఆర్ట్స్ తరపున స్టయిల్ పిఠారా ఎగ్జిబిషన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాంకోఠిలోని కచ్చి భవన్‌లో జూలై,3వ ,4వ తేదిల్లో ప్రముఖ సామాజీక సంస్థ క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో " స్టయిల్ పిఠారా" ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమా రాఠి,వైశాలి ఇనానీ,మీనాల్ సర్ధ్, వినీత్ బల్‌దేవలు తెలిపారు. శనివారం కోఠి ఆంధ్ర బ్యాంకు హస్మత్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ 2019వ సంవత్సరంనుంచి ప్రతిఏటా ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని,ఈ ఎగ్జిబిషన్‌కు మహిళలనుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈసారి నిర్వహించే ఎగ్జిబిషన్‌కు 100కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని,రాఖీ,తీజ్ మేళా పండుగలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు,ఈ ఎగ్జిబిషన్‌లో దేశంలోని పలు రాష్ట్రాలనుంచి ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలుకూడ పాల్గొని,వారికూడ తమ ఉత్పత్తులను ఈ స్టాల్‌లో ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే స్టయిల్ పిఠారా ఎగ్జిబిషన్‌లో మహిళల చేతుల్లో స్వయంగా తయారు చేసిన పలు రకాల వస్తువులు, జ్వేల్లర్స్,డ్రెస్,రాఖీ,తీజ్ మేళా,విభిన్న రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఎగ్జిబిషన్‌ద్వారా వచ్చిన లాభాలను ప్రత్యేకంగా సామాజీక సేవా కార్యక్రమాల్లో భాగంగా రిహబిలిటేషన్,ఆర్ఫాన్ సంస్థలకు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య




అతిథిగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి జి. కావ్య కిషన్‌రెడ్డి,గైనాకాలజిస్ట్ డా. శ్వేతా అగర్వాల్,బి.జె.పి. రాష్ట్ర జాయింట్ ట్రెజరర్ విజయ్ సురానాల చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఎగ్జిబిషన్ ప్రతి రోజు ఉదయం 10.00 గంటలనుంచి రాత్రి 9.00 గంటలవరకు కొనసాగుతుందని, తాము నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ కేవలం సామాజీక సేవలకోసమే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## జోప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హైదరాబాద్ మల్లాపూర్ జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జోప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీతో మాట్లాడడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కార్మికులతో కలిసి ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతు, కార్మికుల అభివృద్ధికి దోహదపడతానన్నారు. అనంతరం జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ వాటిపై కంపెనీ ఎండీ శ్రీనివాస్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వివిఎన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ,జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చందా నగర్ డివిజన్ కార్పోరే టర్ మం జుల రఘునాథ్ రెడ్డి అన్నారు. డివి జన్ పరిధిలోని కేఎస్‌అర్ కాలనీ లో నుతనంగా చేపడుతున్న సీసీ సిసి రోడ్డు నిర్మాణా పనులను శని వారం ఇంజనీరింగ్ అధి కారుల ,కాలనీ వాసులతో కలిసి కార్పొరే టర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మించే రోడ్డు ఉపరితలం (సర్ఫేస్), సమతలంగా ఉండాలని, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగారెడ్డి,రామారావు, సుందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం







హయత్ నగర్, మేజర్ న్యూస్: యోనెక్స్ సన్ రైస్ 11 వ తెలంగాణ సీనియర్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ 2025 ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో అసోసియేషన్ కోశాధికారి, కోచ్ హర్ష నేతృత్వంలో జరిగిన విశ్వవర్మ బ్యాడ్మింటన్ అకాడ మీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ సికింద్రాబాద్లో ముగింపు కార్యక్రమం జరగ గా ఏఎల్డి డిసిపి, బ్యాట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరావు తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఆర్ డి బి ఏ మరియు టిఓసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఆహ్వానం



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఎంఆర్పీఎస్ నాయకుడు దళిత రత్న పొలిమేర సంతోష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను సనత్ నగర్ కు చెందిన నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పద్మశ్రీ అందుకున్న నేపథ్యంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవాలకు ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సతీష్,రామేశ్వరం రమేశ్,రాములు,రాష్ట్ర నాయకులు తదితరులున్నారు.

## బిసి నేత ఆర్.కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాథం

### శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఆర్. కృష్ణయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిసి నేత, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్నాదంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కరించారు ఆర్. కృష్ణయ్య. జగన్నాదంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమాచారి ఉన్నారు.

## నేషనల్ హెచ్ఆర్‌డీ నెట్‌వర్క్ కార్యాలయం ప్రారంభం చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

### మెరుగైన మానవ వనరుల అభివృద్ధి సాధిస్తామని ప్రతిజ్ఞ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేషనల్ హెచ్ఆర్‌డీ నెట్‌వర్క్ (ఎన్‌హెచ్ఆర్‌డీఎన్) హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లో తన అత్యాధునిక కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం ప్రారంభం చేశారు. ఇది దేశవ్యాప్తంగా మానవ వనరుల అభివృద్ధి,ఎక్సలెన్స్, సృజనాత్మకత,సుస్థిరాభివృద్ధి దిశగా తన కృషిని చాటడంలో ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ నిబద్ధతకు ఒక నిదర్శనం.నాయకత్వం, అభివృద్ధి, వృత్తిగత సర్టిఫికేషన్ ప్రోగ్రాంలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఒక కేంద్ర కార్యాలయంగా రూపొందుతుందని ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం ప్రారంభించిన ఈ ప్రాజెక్టు సూచిస్తోంది. అందరికీ ఉపయోగపడే ప్రాంతం, చర్చలకు ప్రోత్సాహం,నిరంతర అభ్యాసం, వివిధ రంగాల్లోని హెచ్ఆర్ నిపుణుల మధ్య పరస్పర విధానాల మార్పిడి లాంటి వాటన్నింటికీ ఇది ఒక చక్కటి వేదికగా నిలిచేలా అద్భుతంగా ఈ భవనాన్ని తీర్చిదిద్దారు.దేశంలో బలమైన మానవ పెట్టుబడి పునాది వేయడానికి తమ సమిష్టి కృషికి నిదర్శనం గా ఈ కొత్త కేంద్రం నిలుస్తుందని ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ విపుల్ సింగ్ అన్నారు. హెచ్ఆర్ వృత్తినిపుణులకు ఇది ఒక డైనమిక్ వ్యవస్థను అందిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం మారుతున్న పని వాతావరణం నేపథ్యంలో ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పంచుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత కీలకమని వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హెచ్ఆర్ నిపుణులు వృత్తిపరంగా ఎదిగేందుకు తాము గణనీయంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ, విద్యాసంస్థలతో పాటు వివిధ రంగాల్లో మానవనరులను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యాన్ని ఈ అత్యాధునిక కేంద్రం మరింత బలపరుస్తుంది.ఈ కొత్త భవనం వల్ల కలిగే విస్తృత ప్రభావం గురించి జాతీయాధ్యక్షుడు ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ, "నైపుణ్యాలు, నాయకత్వాలను పోషించాలన్న ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ జాతీయ నిబద్ధతను ఈ హైదరాబాద్ కార్యాలయ ప్రారంభం ప్రతిబింబిస్తుందని తెలిపారు. హెచ్ఆర్ వృత్తి నిపుణులకు సాధికారత కల్పించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని చెప్పడంలో ఏమాత్రం అనుమానం అక్కర్లేదు. తద్వారా ఇది వివిధ సంస్థలను,దేశవ్యాప్తంగా సమాజాన్ని కూడా బలోపేతం చేస్తుందని చెప్పారు. ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ మాజీ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, విశిష్ట అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి గోపినాథ్‌కు ఘన నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియో జకవ ర్గంలోని యూసఫ్ గూడ డివిజన్‌లోని మహామూద్ ఫంక్షన్ హాల్లో, స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో, జూబ్లీ హిల్స్ శాసనసభ్యులు మరియు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపి నాథ్‌కు ఘన నివాళులు అర్పిస్తూ సంతాప సభ నిర్వహించబడింది. ఈ కార్య క్రమంలో మాగంటి గోపినాథ్ గారి సతీమణి శ్రీమతి మాగంటి సునీత గోపి నాథ్, కుమార్తెలు అక్షర నాగ, దిషిరా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, సోహైల్, కార్పొరేటర్లు దేదీప్యా రావు, వెల్దండా వెంకటేష్, అప్పాల సురేంద్ర యాదవ్, ఇతర డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ రాజీలేని పోరాటం, సేవలకు గుర్తింపే 'పద్మశ్రీ పురస్కారం' : ఎన్. వినయ్, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేస్తున్న రాజీలేని పోరాటం, సేవలకు గుర్తింపుగా ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీ హెచ్ పీఎస్) అధ్యక్షులు ఎన్. వినయ్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగని పూలమాలలు, శాలువాతో వికలాంగులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడు తూ...వికలాంగుల పెన్షన్స్ కోసం, వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం అండగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరా డారని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్స్ కోసం అయినా అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలు చేసి పెన్షన్స్ పెరిగేలా కృషి చేశారని కొనియాడా రు. గుండె జబ్బున్న పిల్లల కోసం పోరాటం చేసి ఆరోగ్యశ్రీ రూపకర్త అయ్యారని, ఎస్ సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నుండి సుధీరంగా పోరాటం చేసి, ఎస్ సీ వర్గీకరణ అమలు చేయించారని చెప్పారు. గతంలో రేషన్ కార్డుపై, ఒక మనిషికి 4 కిలోలు మాత్ర మే బియ్యం ఇస్తుండే వారని, మందకృష్ణ మాదిగ చేసిన రాజీ లేని పోరాటం వల్లనే, నేడు ఒకరికి 6 కిలోల బియ్యం వస్తున్నాయ ని తెలిపారు. ఇలా అయినా చేస్తున్న పోరా టాలకు, సేవలకు గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన ముందుందు మరిన్ని అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవం తుని కోరుకుంటున్నానని వినయ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్ రావు, కె బి జయహరి, పండు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువులు సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో వర్క్ షాప్ ఎక్స్పో - 2025 ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు డా. కే రాజేష్ ఆధ్వర్యంలో అబిడ్స్, చాపల్ రోడ్డు కళాశాలలో శనివారం జరిగిన ఈ వర్క్ షాప్ లో దాదాపుగా వందకు పైచిలుకు క్రియాశీలకమైన ప్రాజెక్టు మోడల్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు ప్రొఫెసర్ ఎల్. శివరామకృష్ణ (డైరెక్టర్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ ) ముఖ్య అతిథిగా మరియు న్యాయ నిర్ణేతగా హాజరై ప్రసంగించారు. ఇంజనీరింగ్ అంటే కేవలం పుస్తకాల చదువుతో ముగిసిపోయేది కాదని అది మన ఆలోచనల్ని, ఆవిష్కరణ సామర్థ్యాన్ని, సమాజ అవసరాలకు అనుగుణంగా మార్చే విధంగా ఉండాలని చెప్పారు. ఇంజనీరింగ్ మోడల్స్ ప్రదర్శన ద్వారా కేవలము తర్కమే కాకుండా, ప్రాక్టికల్ అప్లికేషన్స్ కూడా నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం మన దేశం యువ ఇంజనీర్లకు అపారమైన అవకాశాలు కలిగిన దశలో ఉందని, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, సస్టైనబుల్ డెవలప్మెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి కార్యక్రమాల్లో యువ ఇంజనీర్లు ముఖ్యమైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలైన సర్ సివి రామన్, మేడం క్యూరీ మరియు గొప్ప ఇంజనీర్ అయిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సాంకేతిక ప్రతిభను, ఆవిష్కరణ శక్తిని ప్రపంచానికి చూపించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ కార్, డ్రోన్ టెక్నాలజీ, త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ మొదలగునవి ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. న్యాయ నిర్ణీతగా హాజరైన ప్రొ. శివరామకృష్ణ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కె కృష్ణారావు, మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ , డాక్టర్ సత్యప్రసాద్ లంక , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజు , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , అధ్యాపకులు నరసింహ, డా. ఆర్ గంగాధర్, జేపీ ప్రమోద్, వెంకటసుబ్బయ్య , విద్యార్థి వాలంటీర్లు మేధ, విశిష్ట, వర్షిత, గీతిక, ఆయేషా, అనన్య లతోపాటు వందలాది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎన్.వి.నాగజ్యోతికి పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎన్.వెంకట నాగ జ్యోతిని డాక్టరేట్ వరించింది. చక్కెర ఆధారిత వాహకాలను ఉపయోగించి ఘన వ్యాప్తి సాంకేతికత ద్వారా పేలవంగా కరిగే ఔషధాల జీవ లభ్యతను మెరుగుపరచడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ నాగజ్యోతి చేసిన మార్గదర్శక అధ్యయనం ఔషధ శాస్త్రాలలో కీలకమైన సవాలును పరిష్కరిస్తుందని, పేలవంగా కరిగే ఔషధాల జీవ లభ్యతను పెంచుతుందని తెలియజేశారు. ఆమె పరిశోధన ఘన వ్యాప్తి పద్ధతుల్లో చక్కెర ఆధారిత వాహకాల వినూత్న వాడకాన్ని అన్వేషిస్తుందని, పేలవంగా నీటిలో కరిగే ఔషధాల ద్రావణీయత, కరిగే రేటులో గణనీయమైన మెరుగుదలలను ప్రదర్శిస్తుందన్నారు.ఈ అధ్యయనం ఫలితాలు బీసీఎస్ క్లాస్ %××% ఔషధాలతో సంబంధం ఉన్న పరిమితులను అధిగమించడానికి, చికిత్సా సామర్థ్యాన్ని, రోగి ఫలితాలను సమర్థవంతంగా మెరుగుపరచడానికి ఒక ఆశాజనక మార్గాన్ని అందిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, చక్కెర ఆధారిత వాహకాల ప్రయోజనాలు, ప్రాసెసింగ్ సౌలభ్యం, ఖర్చు-ప్రభావం, అనుకూలమైన నియంత్రణతో పాటు పెద్ద ఎత్తున ఔషధ తయారీకి ఉపకరిస్తాయన్నారు. డాక్టర్ నాగజ్యోతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మైలురాయి డాక్టర్ నాగజ్యోతి అంకితభావం, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణ, శాస్త్రీయ పురోగతి ద్వారా సామాజిక శ్రేయస్సుకు ఉపకరిస్తుందని తెలిపారు.

## స్వేచ్ఛ మరణం దిగ్భ్రాంతికరం

### టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్ట కవయిత్రి స్వేచ్ఛ ఆకస్మిక మృతి అత్యంత బాధా కరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్వేచ్ఛ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె చిన్న వయసులోనే మనకు దూరమవ్వటం విచారకరం. తెలంగాణ రాష్ట్రం ఓ యువ జర్నలిస్టును కోల్పోయిందన్నారు. స్వేచ్ఛ మృతికి సంతాపం ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జడ్పిహెచ్ఎస్ ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విచ్చేసి మాదక ద్రవ్యాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది కేశవరావు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్, వైద్య అనిల్ కుమార్ శ్రీదేవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాధా పద్మజ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ఎస్సై అప్పారావు తదితర పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట,మేజర్ న్యూస్: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పేదరికం కారణంగా వైద్యం పొందలేనివారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనుకు చెందిన ప్రసాద్ గుప్తాకు రూ.1.10లక్షలు,జిలాని బేగంకు లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం పత్రాలను ఆయన శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదల వైద్యానికి తన వంతు సహాయం అందిస్తానని పేర్కొన్నారు. అందుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేలా చూస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి తదితరులున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనంకు చెందిన శ్రీలత కీళ్లవాపులకు సంబంధించిన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నారు. నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త అనిత,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్కోలో 'భారత్ ఉత్సవ్' జూలై 5 నుంచి ప్రారంభం

బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : భారత సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రపంచానికి చాటే ఉద్దేశంతో మాస్కోలోని మనేజ్నాయ స్క్వేర్‌లో 'భారత్ ఉత్సవ్ – ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' జూలై 5 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ ఉత్సవాన్ని మాస్కో ప్రభుత్వం మరియు రష్యాలోని భారత రాయబార కార్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రదర్శనా ప్రాంగణాన్ని వందలాది మొక్కలతో అలంకరించనున్నారు.ఈ ఉత్సవంలో భారతీయ సంప్రదాయ వంటకాలతో సహా అనేక



సాంస్కృతిక కార్యక్రమాలు జరగను న్నాయి. నృత్య ప్రదర్శ నలు, డాన్స్ మాస్టర్ క్లాసులు, హిందీ భాషా పాఠాలు, తబలా వాయించే అవకా శాలు ఉన్నాయి. కథక్, కూచిపూడి నృత్యాలలో శిక్షణ కూడా అందిం చబడుతుంది. ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం రష్యన్, భారతీయ కళాకారుల బృందాలు ప్రదర్శనలు ఇస్తాయి.

# పేద బాలికల జీవితాలలో వెలుగులు నింపుతున్న టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్

## 200పైగా బాలికల స్థితిగతుల్లో మార్పు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : విద్య ద్వారా పేద యువతుల జీవితాలను మార్చడానికి అంకితమైన హైదరాబాద్‌కు చెందిన లాభాపేక్షలేని సంస్థ టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ తన వార్షిక కార్యక్రమం స్పర్శ 2025 ను గర్వంగా ప్రకటించింది. 2014లో దూరదృష్టి గల మహిళా వ్యవస్థాపకులు విభూతి జైన్, రీనా హిందోచా ఆద్వర్యంలో ప్రారంభమైన టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్, అట్టడుగు స్థాయిలో అర్ధవంతమైన మార్పును సృష్టించింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యాల నుండి వచ్చిన బాలికలకు విద్యా స్కాలర్‌షిప్‌లు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, దీర్ఘకాలిక మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని, వీరిలో చాలామంది ఒంటరి తల్లిదండ్రుల కుటుంబాల నుండి వచ్చారు. ప్రకాశవంతమైన, స్వావలంబన భవిష్యత్తును నిర్మించుకోవడానికి యువతులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని, 200 మందికి పైగా బాలికలు ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద చురుకుగా తమ విద్యను అభ్యసిస్తున్నారు, వీరిలో చాలామంది ఇప్పుడు వారి సమాజంలో స్ఫూర్తిదాయక వ్యక్తులుగా ఉన్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో ఉన్న రాధిక, ఇటీవలే ఇన్ఫోసిస్‌లో తన కెరీర్‌ను ప్రారంభించిన మోనే వైష్ణవి ఉదాహరణగా ఉన్నారని వెల్లడించారు. స్పర్శ 2025 అనేది ఈ శక్తివంతమైన ప్రయాణాల హృదయపూర్వక వేడుక. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ పని ప్రభావాన్ని ప్రదర్శించే ప్రత్యేక డాక్యుమెంటరీ ప్రదర్శన, పరివర్తన యొక్క వ్యక్తిగత అనుభవాలను పంచుకున్న దాని యువ లబ్ధిదారుల కదిలే సాక్ష్యాలు ఉన్నాయి. విద్య, మార్గదర్శకత్వం మరియు సమాజ మద్దతు యొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని అన్వేషించడంలో మహిళా సాధికా రతపై ఆలోచనాత్మక ప్యానెల్ చర్చ కూడా జరిగింది. చర్చకు గౌరవనీయమైన ప్యానెలిస్టులలో వీ–హబ్ సిఇఒ సీతా పల్లచోళ్ల, ఫ్యూజీ సిఇఒ మనోహర్ రెడ్డి, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎ. ఫైజ్ ఖాన్ మరియు వోక్సెన్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ లా డీన్ శ్రీలత అన్నమనేని ఉన్నారు. విద్య ద్వారా సమ్మిళిత భవిష్యత్తులను నిర్మించడంపై వారి అంతర్దృష్టులు విభిన్న దృక్పథాలను ఒకచోట చేర్చాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కార్యాలయంలోని ఇండస్ట్రీ %డ% ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సీఈఓ జయేష్ రంజన్, ఐ ఏ ఎస్, ప్రముఖ వ్యవస్థాపకుడు కేఫ్ నీలోఫర్ యజమాని అనుముల బాబు రావు హాజరయ్యారు. సమ్మిళిత అవకాశాలను సృష్టించడం, ప్రభావవంతమైన అట్టడుగు స్థాయి చొరవలకు మద్దతు ఇవ్వడంలో ఉమ్మడి నిబద్ధతను వారి భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది.టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ దాని లక్ష్యాన్ని మార్గనిర్దేశం చేస్తూనే ఉన్న అంకితభావం, దార్శనిక సభ్యుల బోర్డు ద్వారా మద్దతు ఇవ్వబడుతుంది. బోర్డులో ఎంఎస్ఆర్, శ్రీవిద్య రెడ్డి, కీర్తి చింతలపురి, బ్రిగేడియర్ ఇందర్ సేథి, సందీప్ రెడ్డి, అంకిత్ అగర్వాల్ పాల్గొన్నారు.

# యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య

## అంత్యక్రియల్లో పాల్గొన్నప్రజాసంఘాల నేతలు, జర్నలిస్టులు.తెలంగాణ ఉద్యమకారులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : టీన్యూస్ లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ శుక్రవారం తన ఇంట్లో అనుమానస్పద పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకుంది .జవహర్‌నగర్ రాంనగర్‌లో ఆమె తన తల్లితో కలిసి నివసిస్తుంది..చిక్కడపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని గాంధీ హాస్పటల్‌కు తరలించారు.స్వేచ్ఛ ఉద్యమ కుటుంబం నుండి వచ్చింది .తెలంగాణ మలి దశ ఉద్యమంలో జర్నలిస్టుగా ఆమె కీలకపాత్రపోషించింది.వైవాహిక జీవితంలో కొన్ని సమస్యలు ఎదుర్కొని వివాహ బంధం నుండి దూరంగా ఉంది ప్రగతిశీల మహిళాసంఘం ,చైతన్యమహిళాసంఘం తదితర ప్రజాసంఘాల నేతలు ఈ వివరాలను వెల్లడించారు.స్వేచ్ఛ ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంఘాల నేతలు డిమాండ్ చేసారు.పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి.అనసూయ, పీఓడబ్ల్యూ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మంగ, ,కన్వీనర్ చైతన్య మహిళాసంఘం బి.జ్యోతి ,పీఓడబ్ల్యూరాష్ట్ర అధ్యక్షులు డి.స్వరూప ఈమేరకు ఓ ప్రకటనలో వివరాలను తెలిపారు స్వేచ్ఛ మరణానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.స్వేచ్ఛ తండ్రి శంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. స్వేచ్ఛ ఆత్మహత్యకు బాద్యులైన వారిపై చర్యలు చేపట్టాలని ఆయనకోరారు.చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదుచేసుకుని కేసు పూర్వాపరాలు దర్యాప్తు చేస్తున్నామని రాజునాయక్ తెలిపారు.ప్రముఖ జర్నలిస్టు ,యాంకర్ స్వేచ్ఛఆత్మహత్యకు కారకులను గుర్తించి చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని ఆర్పిఐ పార్టీ డిమాండ్ చేసింది.రఘు, గాడిరవి, రత్నప్రసాద్, స్నేహలత, రోజారాణి తదితరులు ఈ మేరకు డిమాండ్ చేసారు.స్వేచ్ఛ అంత్యక్రియల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్,సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మెన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కుమార్, తెలంగాణసాహిత్య అకాడమీ పూర్వ ఛైర్మెన్ జూలూరు గౌరీశంకర్, ప్రజాగాయని విమల ,బీఆర్ఎస్ నేతలు, ప్రజాసంఘాల నేతలు,వివిధ పార్టీలనేతలు, జర్నలిస్టులు,యాంకర్లు స్వేచ్ఛ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. స్వేచ్ఛకు కన్నీటి వీడ్కోలు ఇచ్చారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# రాందేవ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: రాందేవ్ హాస్పిటల్ ఎండి కమలాకర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాందేవ్ హాస్పిటల్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో బంధు మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరిగెల రఘునాథ్ బాబు డాక్టర్ కమలాకర్ రావుకు పూల బొకే అందజేసి దంపతులకు శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిజన రఘునాథ్ బాబు మాట్లాడుతూ దేశ సేవలో విశేష సేవలు అందించి, ప్రస్తుతం రాందేవ్ ఆసుపత్రిలో మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో కీలక భూమిక పోషిస్తున్న డాక్టర్ కమలాకర్ రావు సేవలు ఈ సమాజంలో సుస్థిరంగా ఉంటాయన్నారు. కమలాకర్ రావు సేవలను గుర్తించి ఆదరణ ఫౌండేషన్ గతంలో ఆదరణ ఎక్సలెన్సీ అవార్డు అందజేసినట్లు తెలి పారు. అనంతరం సుమన్ టీవీ తో పాటు అనేక అవార్డులు లభించాయని పేర్కొన్నారు. డాక్టర్ కమలాకర్ రావు నిండు నూరేళ్లుగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎండి డాక్టర్ కమలాకర్ సతీమణి డాక్టర్ లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ సమాజానికి ఎంతో సేవలు అదిస్తుందని, ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, కోఆర్డినేటర్ కల్పన మంతెన, కాంగ్రెస్ నాయకులు మేకల మైఖేల్, ఏసు పాదం, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## "ఊరి చివరి మనిషి" రిటైర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జుంటిపల్లి రాములు ఆత్మకథ గ్రంథావిష్కరణ




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జుంటిపల్లి రాములు రాసిన ఆత్మకథ "ఊరి చివరి మనిషి" శుక్రవారం జరిగిన ఒక వేడుకలో ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి, రాజకీయ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ హెచ్. సుధాకర్ రావు, ప్రముఖ సినీనటుడు సుమన్ హాజరై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాములు ప్రేరణాత్మక జీవయానాన్ని వారు ప్రశంసించారు. ఊరి చివరి మనిషి" అనేది పోలీస్ అధికారుల వ్యక్తిగత జీవితాల్లో వారు ఎదుర్కొనే భావోద్వేగ, సామాజిక, వ్యక్తిగత సవాళ్లను హృదయవిదారకంగా చిత్రించే ఒక శక్తివంతమైన రచనగా వారు పేర్కొన్నారు. అధికారిక వేషానికి ఆవరణగా ఉన్న నిజమైన జీవితాన్ని రచయిత స్పష్టంగా ఆవిష్కరించగా, కుటుంబాల నుండి దూరంగా గడిపే కాలం, సామాజికంగా ఎదురయ్యే ఒంటరితనము, వృత్తి ఒత్తిడులు, మానసిక ఆంతర్యం వంటి అనేక సమస్యలు పాఠకుల ముందుకు తెచ్చారని వివరించారు. అనేక ఒడిదుడుకులు, అవరోధాలను ఎదుర్కొంటూ రాములు తన జీవితం ధైర్యం, నిజాయితీ, స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి దశలో సాహసంగా ముందుకు సాగిన ఆయన కథ, కష్టాలను జయిస్తూ సేవ విలువలతో జీవితం ఎలా విజయవంతం అవుతుందో సూచిస్తుందని వెల్లడించారు. పోలీస్ వృత్తి వెనుక ఉన్న మానవీయతను ప్రతిబింబించే రచనగా అభివర్ణిస్తూ, ఇది భవిష్యత తరాలకు ప్రేరణనిచ్చే వాస్తవ




సంఘటనల సంపుటిగా కొనియాడారు. "ఊరి చివరి మనిషి" ఒక సాధారణ ఆత్మకథ మాత్రమే కాదు ు ఇది సేవలో ఉండే ఎన్నో కనపడని హీరోల పట్ల నివాళిగా నిలుస్తుంది. వీరు తమ వ్యక్తిగత బాధలను మౌనంగా భరిస్తూనే దేశానికి సేవ చేస్తారు. రాములు జీవితం, ప్రామాణికతతో బతికి గౌరవంగా ముందుకు సాగాలనుకునే వారికి ఒక దీపస్తంభంలా మారుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు.

# విగ్రహ దాతలకు మెమొంటోల అందజేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని చిల్డ్రన్స్ పార్క్‌లో వనస్థలిపురం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతి పిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగిందని లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్టా దూరయ్య, ప్రధాన కార్యదర్శి నందకిషోర్, కోశాధికారి అత్తులూరి మలికార్జున్‌రావులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విగ్రహ దాతలు, సభ్యులకు మెమొంటలోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం సంతోషదాయకంగా జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## ప్లేస్‌మెంట్ శిక్షణలో నూతన దిశగా ప్రెప్‌ఇన్‌స్టా టిటీపీఒసీ భాగస్వామ్యం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ శిక్షణ మరియు నియామక అధికారుల సమాఖ్య ఆధ్వర్యంలో షాద్నగర్‌లో జరిగిన రెండు రోజుల ఉద్యోగావకాశాల మేళా కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి రంగంలో ప్రఖ్యాతిగా నిలిచిన ప్రెప్‌ఇన్స్టా సంస్థ ప్రముఖంగా పాల్గొంది. విద్యాసంస్థలు, నియామక సంస్థలు, పాలకులు, శిక్షణ సంస్థల మధ్య అనుసంధానాన్ని బలపరిచే దిశగా ఈ సదస్సు కీలకంగా మారింది. విద్యార్థులు విద్యాసంస్థల నుంచే ఉద్యోగానికి సిద్ధంగా తయారవ్వాలన్న లక్ష్యంతో శిక్షణ, అంచనా, నియామక ప్రక్రియలను ఒకే వేదికపై సమన్వయం చేయాల్సిన అవసరం ఉన్నదని సంస్థ ప్రధాన కార్యదర్శి మనీష్ అగర్వాల్ తెలిపారు. పట్టభద్రుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిద్ధంగా ఉన్న విద్యార్థుల శాతం చాలా తక్కువగా ఉండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రెప్‌ఇన్స్టా రూపొందించిన వినూత్న విద్యా వేదిక ప్రస్తుతం రెండు వందలపైగా విద్యాసంస్థలలో వినియోగంలో ఉండి, విద్యార్థుల శిక్షణ, అంచనా, అభివృద్ధి మార్గాలను సమగ్రంగా అందిస్తోంది. ముఖ్యంగా మేధస్సు ప్రాతిపదికన శిక్షణ కల్పిస్తూ, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలను కల్పించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది.పాత విధానాలపై ఆధారపడుతూ విద్యార్థులను నైపుణ్యంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయకపోతే, అభ్యాసం, ఉపాధి మధ్య లోటు పెరుగుతుందని సూచిస్తూ, కాలేజీల నైపుణ్య కేంద్రాల మధ్య పరస్పర సహకారం పెంపొందించాల్సిన అవసరాన్ని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యా వ్యవస్థలో సమగ్రమైన మార్పుకు గుంపు స్థాయిలో చర్చలు జరగడంతోపాటు, భవిష్యత్ తరం ఉద్యోగాల కోసం సమర్థవంతమైన శిక్షణా విధానాలపై దృష్టి సారించనుంది.

## ఉద్యమకారుల సంక్షేమంకోసం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 12సంవత్సరాల తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి సమాలోచన సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి ఎస్వీకే లో నిర్వహించారు.ప్రఫుల్లా రాంరెడ్డి, బాకారం లావణ్య,కోరెసాయిరాం,బుల్లెట్ వెంక న్న ,దాసోజు లలిత, అరుణోదయ బైరాగి ,తదితర ఉద్యమనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపే అమలు చేయించుకోవాలని ఉద్యమకారులు సూచించారు. ఉద్యమకార్యాచరణను చర్చించారు.ఫేక్ ఉద్యమకారులను ఏరివేయాలని సూచించారు. ఈ దిశగా పనిచేస్తున్న ఉద్యమసంస్థలు సంఘటితంగా ఏకంగా ఉద్యమించాలని నేతలు కోరారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఓయూలో జూలై 3నుండి 5 వరకు మూడురోజుల ఉద్యమకారుల దీక్షను చేయనున్నట్లు ప్రకటించారు. ప్రఫుల్లా రాంరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున్న ఉద్యమకారులతో జూలైలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దాసోజు లలిత మాట్లాడుతు సంబండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్రపోషించారని,ఉద్యమఫలాలు వారికి అందాలని సూచించారు .ఉద్యమంలో అమరులైన వీరుల కుటుంబసభ్యులు, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కళాకారులు, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమనేతలు కల్సి ఉమ్మడిగా ఉద్యమించి తమ సంక్షేమం,హక్కులనుసాధించుకోవాలని వక్తలు సూచించారు.

## బాలసాహిత్యం ఆవిష్కరణ



ఆయుషి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ సభ ఎస్వీకేలో జరిగింది. బాలసాహిత్య రచయిత్రి సింహాద్రి నాగశిరీష రచనలు- టింకు ,విరిజల్లు పుస్తకాలను ఆవిష్కరించారు.సింహాద్రి ఆయుషి రచనలు ఫైనల్లీ ఏ ట్రూ ఫ్రెండ్- పుస్తకాన్ని ఆవిష్కరించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## యువకుడు అదృష్టం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంట్లో నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్పేట్ కు చెందిన పండుగలు మహేందర్ డ్రైవర్గా పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్లారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుపక్కల ప్రాంతాలు తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## వినతి



గాంధీభవన్ లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ను కలిసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలపై వినతి పత్రం సమర్పించడమైనది.శ్రీకాంత్ ఉమా రేణుక లత కవిత మహేశ్వరి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ▶▶ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 28) : గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని నోముల, మంచాల, ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్ తండా , లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామాలు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, నాయకులు ఎద్మ నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, జయానందం, జెనిగె వెంకటేష్, కావలి శ్రీనివాస్, పల్లాటి రవీందర్, గుడిమల్ల చంద్రయ్య, పెర్క మూర్తి, ఐలేష్ యాదవ్, పాశం వెంకటేష్ గౌడ్, పల్లాటి జంగయ్య, పి. బాల్‌రాజ్, తిరుమల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పల్లాటి భాస్కర్, గంట కృష్ణ, ఎండీ రియాజ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, మంగళారం మహేష్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ ఛానల్ పై దాడికి టీడబ్ల్యూజేఎఫ్ ఖండన

## దాడి చేసిన వారిని శిక్షించాలి



హైదరాబాద్,జూన్ 28: మహా టివి న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఛానల్ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టులు పని చేస్తున్న సమయంలోనే బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద బండ రాళ్ళతో విధ్వంసానికి పాల్పడడం, బీభత్సం సృష్టించడం సరికాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వారు వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో పత్రికలు,ఇతర మీడియా సంస్థలు ప్రచురించే, ప్రసారం చేసే వార్తా కథనాల్లో తప్పులుంటే వాటిపై చర్యలు తీసుకోవడానికి చట్టపరమైన మార్గాలున్నాయని, కానీ ఈ విధంగా భౌతిక దాడులు చేయడం సహించరానిదని పేర్కొన్నారు.ఈ దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ముక్తకంఠంలో ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించవలసిన వివిధ పార్టీల నేతలు మీడియా సంస్థలపై, అందులో పని చేస్తున్న జర్నలిస్టులపై దాడికి దిగడం భారత రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వార్తా కథనాలు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని మహా టీవీ స్టూడియో పై దాడి చేసిన దుండగులు హెచ్చరికలు చేసినట్లు మహా టీవీ యాజమాన్యం పేర్కొన్నదని, తక్షణమే పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం ఈ ఘటనపై విచారణ జరిపి దుండగులు ఎవరు..? ఎందుకు దాడి చేశారు..? అనే విషయాలను ప్రజానీకానికి తెలియపరచాలని వారు డిమాండ్ చేశారు.

# అగ్నివీర్ ట్రైనింగ్ నుండి మిస్సైన యువకుడు సతీష్

## కుటుంబాన్ని ఓదార్చిన జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి



అగ్రివీర్‌కు ఎంపికయిన సతీష్ (ఫైల్)

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 28): అగ్నివీర్‌లో ఎంపికైన యువకుని కుటుంబంలో తీరని ఆవేదన అమలు కు రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, బేగంపేట్ గ్రామానికి చెందిన దయ్యాల సతీష్ అనే యువకుడు ( 20) 2024 మార్చిలో అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు, ఎప్రిల్ మాసంలో శిక్షణ నిమిత్తం కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులోని ది మద్రాస్ పాపర్స్ హెక్యూ మెగ్ అండ్ సెంటర్‌కు వెళ్లాడు. రెండు నెలలుగా అక్కడ శిక్షణ పొందుతున్నాడు. సతీష్‌ను శిక్షణ కేంద్రంలో ఓ సార్ శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ నెల 25 వ తేదిన ట్రైనింగ్ సెంటర్ నుండి తప్పిపోయాడు.దీంతో కర్నాటక పోలీసులు మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేశారు. కుమారుడు తప్పిపోయాడన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కొమురయ్య, సంతోష కన్నీటి పర్యంతమవుతున్నారు.

★యువకుడు మిస్సైన విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి శనివారం బేగంపేట్ గ్రామానికి చేరుకుని సతీష్ తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం నింపారు. ఇట్టి విషయం కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, కర్నాటక స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల అధికారులతో మాట్లాడతున్నామని తెలిపారు. సతీష్ ఆచూకి తెలిసే వరకు ప్రయత్నం చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ వరికుప్పల బాల్‌రాజ్, గౌర పర్వతాలు, మల్లేష్, రఘునందన్, అనిల్ తదితరులు ఉన్నారు.



సతీష్ కుటుంబాన్ని ఓదార్చుతున్న నర్సింహరెడ్డి

# అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 28): అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం అని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఫ్రెండ్స్ కాలనీలోని 13 డిసెంబర్ 2024 రోడ్డు వేయగా ఆరు నెలలు గడవక ముందే పాడవడం వలన అట్టి రోడ్డును మల్లి తొవ్వి కొత్తవి వేయడంతో ప్రజా ధనం వృదా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని లేక పోతే ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బుద్దొలు బాబు, మహేశ్వరం బాబురావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలల, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి శనివారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీని సహాయం కోరిన వెంటనే లక్ష రూపాయలు విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శేఖర్ పంతులు, బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, దినేష్‌సాగర్, మధు, కర్ణకోట నరేందర్, అమేరేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

## -రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) :విద్యార్థులు కష్టపడి చదవాలని రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సీల్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చెడు వ్యాసనాలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఫోన్ ద్వారానే అనేక నేరాలు జరగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. పేద విద్యార్థుల చదువులకు సహకరం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, మధుసూదన్, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మెన్ సారా శివకుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నారేగూడెం మొగులయ్య, కార్యదర్శి కృష్ణ, సభ్యులు మహేష్, రమేష్, ప్రశాంత్, కరుణ్, శ్రీకాంత్, కరుణకర్, రవి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు .

# నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించండి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం నిర్దవెల్లికి ఉదయం, సాయంత్రం పాఠశాలల వేళల్లో బస్సులు నడపాలని ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ నేతృత్వంలో శనివారం గ్రామస్తులు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు. ఉదయం, సాయంత్రం నిర్దవెల్లి, శ్యాంరావుతండా నుంచి వద్యార్థులు కేశంపేట, షాద్‌నగర్ స్కూళ్లు, కళాశాలలకు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిర్దవెల్లి నుంచి షాద్‌నగర్‌కు బస్సును నడపాలని గ్రామస్తులు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు ఉమాపతి, నాగరాజు, ఆమేర్, శ్రీశైలం, ఖాజాపాష, ముత్యాలు తదితరులు ఉన్నారు.